# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై
# చర్యలు తీసుకోవాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్



**కొత్తగూడెం, మే30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకొని రైతులకు సకాలం లో నాణ్య మైన విత్తనాలు సరఫరా చెయ్యాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో రవేందర్ నాథ్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం రంగాకిరణ్ మాట్లాడుతు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు లక్షల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తుండటంతో విత్తనాల డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది కనుక అది అదునుగా చేసుకొని ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో విత్తన వ్యాపారస్తులు అమాయక రైతులు, పెట్టుబడి లేని రైతులను ఎంచుకొని వారికీ నాణ్యత లేని నకిలీ విత్తనాలు ఇస్తున్నారు. మంచి విత్తనాలు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు.

ఈ మధ్య కొంత మంది విత్తన వ్యాపారాలు రైతులకు ఆడ మగ మొక్క జొన్న విత్తనాలు అధిక దిగుబడి ఇస్తాయి అని చెప్పి రైతులను మోసం చేసి వారికీ విత్తనాలు అంటగడుతున్నారు. కానీ అవి అనుకున్న రీతిలో దిగుబడి ఇవ్వక పోవడం తో రైతులు పెద్ద ఎత్తున నష్ట పోతున్నారు. అదేవిధంగా పత్తి మిర్చి విత్తనాలు కూడ ప్రభుత్వ అనుమతి ఉన్న షాప్‌లు కాకుండ గ్రామాల్లోకి నేరుగా వెల్లి కొంతమంది విత్తన వ్యాపారాలు తక్కువ ధరకి అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు మాది కొత్త కంపెనీ కాబట్టి ప్రస్తుతం అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు తక్కువ ధర కె ఇస్తున్నాం అని రైతులను నమ్మించి నకిలీ విత్తనాలు ఇస్తున్నారు. తరువాత ఆ విత్తనాలు నకిలీవి పంట దిగుమతి సరిగా రాలేదు అని రైతుల అడుగుదాం అని అనుకున్న నకిలీ విత్తనాలు అమ్మిన వారి అడ్రస్ కూడ నకిలీది కావడంతో రైతులు భారీగా నష్ట పోయి ఆర్థికంగా దెబ్బతిని ఆఖరికి ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు కనుక ఇప్పుడు వచ్చే వ్యవసాయ సీజన్ లో రైతులకు అనుమతి ఉన్న షాప్ ల్లో నాణ్యత కలిగిన విత్తనాలు సకాలంలో అందే విధంగా చూసి ఉద్దేశపూర్వకంగా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.

ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు లట్టి మురళి,పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గంధమల్ల కిరణ్, మాదారపు లక్ష్మణ్, గుండు రాజు, నరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## హనుమాన్ జిమ్ ప్రారంభించిన రజాక్



**కొత్తగూడెం, మే30(కెరటం ప్రతినిధి)**

రామవరం చెందిన హనుమాన్ ఫిట్నెస్ జిమ్ కొత్త తరహా తోటి అధునాత ఎక్విప్మెంట్ తోటి పున ప్రారంభం జరిగింది. ఈ జిమ్ ప్రారంభానికి ముఖ్య అతిథి కేజీఎం ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కాంగ్రెస్ పార్టీకి చెందిన మోత్కూరి ధర్మరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్యూరిటీ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ చెందిన నాగరాజు, శ్రేయోభిలాషులు బాను, కమల్, పూర్ణ చెందర్, వక్తలు మాట్లాడుతూ.. పెడదారి పట్టకుండా, వ్యాయామానికి ఉపయోగించినట్టయితే మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని, మంచి పౌరులుగా ఎదుగుతారని తెలపడం జరిగింది. రామవరం ప్రముఖులు,ఇతర అతిథుల చేతులమీదుగా ఘనంగా పున ప్రారంభం జరిగింది. కార్మిక ప్రాంతానికి చెందిన ఈ జిమ్ము ఓపెన్ కావడం ఇతర ప్రజలు కార్మికులు అర్షం వ్యక్తం చేశారు. హనుమాన్ ఫిట్నెస్ జిమ్ చెందిన అధినేత కమలాకర్‌ను అభినందించారు.



## రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

- రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో ఇవ్వాలి
- రైతులకు ఖరీఫ్ సీజన్ రైతు బంధు ఇవ్వాలి
- ఎమ్మార్పీ కంటే అధికధరలకు విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం, మే30(కెరటం ప్రతినిధి)**

రైతులకు వెంటనే పచ్చిరొట్ట విత్తనాలు,ఎరువులు సకాలంలో అందజేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వొకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయని పరిస్థితి ఉందన్నారు.వడ్ల కొనుగోళ్లలో కట్టింగ్ పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు.రైతులు ఎరువులు,పచ్చిరొట్ట విత్తనాల కోసం క్యూలైన్లు కట్టడం దారుణమన్నారు.బీటీ-2 రకం పత్తి గింజల ఎమ్మార్పీ 864 రూపాయలు ఉంటుందని కానీ యుఎస్ అగ్రిసీడ్స్ రకం విత్తనాలను బ్లాక్ మార్కెట్ లో 1600 రూపాయల నుండి 2000 వరకు అమ్ముతున్నారని అటువంటి డీలర్లను గుర్తించి వారి డీలర్ షిప్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతులు విత్తనాలు కొనడానికి ఖరీఫ్ సీజన్ రైతు బంధు నిధులు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే రైతులకు జిలుగు,పిల్లిపెసర,పెసర విత్తనాలు మరియు కంది గింజలు ఇవ్వాలని కోరారు.గత సీజన్ లో నకిలీ విత్తనాల వల్ల చాలా మంది వరి,మిర్చి వేసిన రైతులు నష్టపోయారని ఈ సీజన్ లో న్యాణమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, సందెలా సందీప్,సమీర్,నన్ను తదితరులు పాల్గొన్నారు.